

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 03 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 04, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఎన్నికల సంస్కరణలపై.. చర్చించే దమ్ముందా !





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- దొంగ ఓట్లు, చనిపోయినవారి పేర్లు - ఇంతకీ ఎవరి లాభం?
- ఆధార్‌తో 2 కోట్లు తొలగించారు.. ఓటరు లిస్ట్‌లో ఎందుకు గందరగోళం?
- ఒకే వ్యక్తి.. రెండు అసెంబ్లీలు.. మూడు పెన్షన్లు - ఇదీ మన న్యాయమా?
- గవర్నర్ గుదిబండ.. మండలి భారం - దేశం భరించాలా?
- ఎన్నికల సంఘంపై విమర్శ చేస్తే జైలు.. చట్టం తెస్తారా?
- జస్టిస్ బీఆర్ గవాయ్ హెచ్చరిక.. SCలో క్రిమీలేయర్ - చర్చిస్తారా?
- టెక్నాలజీ ఉంది.. AI ఉంది.. ఇంకా ఎందుకు నకిలీ ఓట్లు?
- ఆధార్ లింకింగ్ + AI డీ-డూప్లికేషన్ - ఇప్పుడే అమలు చేయొచ్చు కదా!
- ప్రతి ఎన్నికల ముందు 'సర్' తప్పనిసరి చేయాలి.. అంగీకరిస్తారా?
- బీహార్ నుంచి బెంగాల్ వరకు.. విపక్షాల రాజకీయ డ్రామా ఆపండి!
- చిత్తశుద్ధి లేకపోతే.. ఈ సంస్కరణలు ఎప్పటికీ రావు
- అధికారం-విపక్షం కలిసి ఒక్కసారి దేశం కోసం నిలబడండి!
- ఇప్పుడు చర్చించకపోతే.. ఎప్పుడు చర్చిస్తారు?

పార్లమెంట్ ఇప్పుడు దేశ ఎన్నికల వ్యవస్థను కాపాడుకునే బృహత్తర బాధ్యత తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. దొంగ ఓట్లు, చనిపోయినవారి పేర్లు, నకిలీ నమోదులతో గుదిబండలా మారిన ఓటరు జాబితాలను శుభ్రపరచడం నుంచి... ఆధార్ లింకింగ్, AI ఆధారిత డీ-డూప్లికేషన్, టెక్నాలజీ వినియోగం ద్వారా ఎన్నికల ప్రక్రియను అతి సులువు, అతి పారదర్శకంగా మార్చడం వరకు... గవర్నర్ వ్యవస్థ, మండలి విధానం, ఒకే వ్యక్తి వరుసగా గెలిచి డబుల్ పెన్షన్లు దక్కించుకోవడం వంటి దేశానికి భారంగా మారిన అంశాలన్నీ సమగ్ర ఎన్నికల సంస్కరణల చర్చలో భాగం కావాలని డిమాండ్ బలంగా లేస్తోంది. రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తూ రాజ్యాంగం గురించి గొప్పలు చెప్పుకునే ధోరణికి అడ్డుకట్ట వేయాలని, అలాంటి విమర్శలు చేస్తే శిక్షార్హుల్ని చేసే చట్టాలు తీసుకురావాలని... సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా రిటైర్ అయిన జస్టిస్ బీఆర్ గవాయ్ సూచనల నుంచి SCలలో క్రిమీలేయర్ వర్తింపు వరకు అన్ని కీలక అంశాలను బయటపెట్టి, అధికార, విపక్షాల చిత్తశుద్ధిని పరీక్షించేలా విస్తృత పార్లమెంటరీ చర్చకు శ్రీకారం చుట్టాలన్న డిమాండ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా పెరిగిపోతోంది. ఈ చర్చ జరిగితేనే ప్రభుత్వం నిజాయితీ, విపక్షాల నిబద్ధత - రెండూ ప్రజలకు బయటపడతాయన్న సందేశం స్పష్టంగా వినిపిస్తోంది.

- (హైదరాబాద్, జై భీమ్ డెస్క్)

2



6

## హుస్నాబాద్‌లో రూ. 262.78 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

## భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం
- ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



2

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

### రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్

### భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్

### దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం



**న్యూఢిల్లీ,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):** దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని



డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్

- మిగతా 7లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

**వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్**

**రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక**

**న్యూఢిల్లీ,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# మరింతగా క్షీణించిన రూపాయి

**ముంబై,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26–రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# 13 మంది కుటుంబ సభ్యలను కాల్చివేత

**హంతకుడికి బహిరంగ మరణం**

**బాలుడితో కాల్చి చంపించిన అఫ్గాన్ పోలీసులు**

**కాబూల్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

తాలిబాన్ పాలిత అఫ్ఘానిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంతకుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు ఆఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారుణంగా హత్య చేసిన నిందితుడు మంగల్‌ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' అంటే ప్రతీకార శిక్ష జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని తుపాకీతో కాల్చి చంపాడు.ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమయంలో తాలిబాన్ అధికారులు కుటుంబంలో బతికున్న బాలుడు అబ్దుల్ రహ్మాన్ మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మంగల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సందర్భంగా స్టేడియం భిడ్డు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్ధరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

**న్యూఢిల్లీ,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

**(హైదరాబాద్, జై భీమ్ డెస్క్)**

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమీలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్‌ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టంచేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002–2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం**

**ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్సులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తలు: కలెక్టర్

**హన్మకొండ,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ సూచించారు. మూడో విడత పంచాయతీ నామినేషన్ల పక్రియ బుధవారం నుంచి ప్రారంభం కాగా, దామెర మండల కేంద్రంతోపాటు ఓగ్లాస్‌పూర్ క్లస్టర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థులు సరైన పత్రాలు జత

# హైదరాబాద్‌లో పోలీసులు చేదించిన నకిలీ లేబుల్ ముద్రణ రాకెట్ : తలారి రంగయ్య అరెస్ట్






**హైద్రాబాద్, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

నకిలీ మద్యం కుంభకోణానికి ఉపయోగించిన బ్రాండెడ్ లేబుళ్ల ముద్రణలో పాల్గొన్నట్లు ఆరోపణలపై హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన డీటీపీ అండ్ ప్రింటింగ్ వృత్తిదారుడు తలారి రంగయ్యను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. దర్యాప్తు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం తయారీ ముఠాతో అనుబంధంగా రంగయ్యపై కీలక పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పోలీసుల ప్రకారం, 2022 నుంచి 2024 జనవరి వరకు రంగయ్య నకిలీ స్టిక్కర్ లేబుళ్లను పెద్దఎత్తున ముద్రించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. దాదాపు 2,30,000 నకిలీ లేబుళ్లను ఇతను తయారు చేసి, వాటిని నకిలీ మద్యాన్ని ఒరిజినల్ బ్రాండ్ మాదిరిగా మార్కెట్లోకి పంపేందుకు వాడినట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తు ప్రకారం, రంగయ్య ఆంధ్ర గోల్డ్ విస్కీ, ట్రాపికానా, రాయల్ లాన్సర్ వంటి ప్రముఖ బ్రాండ్ల నకిలీ లేబుళ్లను ముద్రించి ఆంధ్రప్రదేశ్‌లో నడిచిన మద్యం కుంభకోణానికి సరఫరా చేసినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో అతడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జనార్దన్ రావు, శ్రీనివాసరావులతో కలిసి పనిచేసినట్టు పోలీసులు చెబుతున్నారు. నకిలీ మద్యం విక్రయంతో భారీ ఆర్థిక నష్టం, ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున ప్రత్యేక దర్యాప్తు బృందం కేసును లోతుగా విచారిస్తోంది. నిండితుడిపై సంబంధిత సెక్షన్లతో కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్‌కు హాజరుచేశామని అధికారులు వెల్లడించారు.

# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**



క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# దివ్యాంగుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం





**సమాజానికి స్ఫూర్తి ప్రదాతలే దివ్యాంగులు: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు జిల్లా, 3డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే కేంద్ర విషయంతో బుధవారం ఘనమైన కార్యక్రమం జరిగింది. ఈ వేడుకను జిల్లా సంక్షేమ అధికారి తుల రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ దివాకర టి.ఎస్. సందేశం ౦ దివ్యాంగుల సాధికారతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ౦ దివ్యాంగుల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. దివ్యాంగులు సమాజానికి అసలైన స్ఫూర్తి. ప్రపంచ వేదికలపై దేశ గౌరవాన్ని పెంచిన ఘనత వారిదే. వారిని గౌరవంగా, ఆత్మీయంగా చూడడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సంఘం ప్రతిపాదించిన డిమాండ్లపై స్పందిస్తూ ౦ దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం కింద నిర్దేశిత రోజులు కల్పించడం, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు పూర్తి సహకారం, వడ్డీ రహిత రుణాల సదుపాయం, విద్య%-%ఆరోగ్యం%-%ఉపాధి%-%సామాజిక భద్రత రంగాల్లో చర్యలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ మాట్లాడుతూ ౦ దివ్యాంగులకు సమాన అవకాశాలు, సమాన గౌరవం కల్పించే బాధ్యత సమాజం అంతటికిదేనని అన్నారు. దివ్యాంగుల ప్రతిభను వెలిగించే వేదికలు సమాజ ప్రగతికి దోహదమని ఆయన పేర్కొన్నారు. స్వాగతోపన్యాసంలో తుల రవి మాట్లాడుతూ ౦ దివ్యాంగులు దైవంతో సమానమని, ప్రత్యేక ప్రతిభ కలిగిన వారని, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వ పలు పథకాలను వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా వాటిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**డీఆర్డీఓ శ్రీనివాస్ వివరాలు.. ప్రత్యేక సేవలు, కేంద్రాలు..**

డీఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు ఒంటరిగా భావించకుండా ప్రభుత్వం, సమాజం అండగా ఉంటుందని తెలిపారు. డీఆర్డీఏ ద్వారా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో పాటు మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో ప్రత్యేక నైబర్‌హుడ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రతీ నెల నిర్ణీత తేదీల్లో స్పీచ్ థెరపిస్ట్, ఫిజియో థెరపిస్ట్, కౌన్సిలర్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని, 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. ప్రధాన డిమాండ్లుగా ౦ బ్యాంకుల ఆధారంలేకుండా నేరుగా ప్రభుత్వ రుణాల మంజూరు, ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు, అన్ని అధికార సమావేశాలు, కార్యక్రమాల్లో దివ్యాంగుల కమిటీల భాగస్వామ్యం, జిల్లాలో క్రీడలు, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు గణనీయంగా నిర్వహించాలనివి పేర్కొన్నారు. డీడబ్ల్యూఓ, డీఆర్డీఓ చేపట్టిన కార్యక్రమాలకు సంఘం ధన్యవాదాలు తెలిపింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, దివ్యాంగులతో కలిసి దివ్యాంగుల సాధికారతకు అంకిత భావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన దివ్యాంగ క్రీడాకారులను కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వయంగా మెడల్స్, బహుమతులు, ప్రశంసాపత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారులు, ఏపిడిలు, దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు పూజారి మాణిక్యం, కనకం రాజు, సిబ్బంది నాగేంద్ర, కొర్ర శంకర్, మీర్జా బేగ్, ఎఫ్ఆర్ఓ గణేష్, డిసిపిఓ ఓంకార్, డిసిపియు, సి.హెచ్.ఎల్., సఖి విభాగాల సిబ్బంది, అలాగే జిల్లా నలుమూలల నుండి వచ్చిన దివ్యాంగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి కోరితే దేశద్రోహమా?

**పిడిఎస్‌యూ ఆగ్రహం**




**వరంగల్, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

ఢిల్లీలో పెరుగుతున్న గాలి కాలుష్యానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన శాంతియుత ఆందోళనలపై ఢిల్లీ పోలీసులు మోపిన ఉపా, దేశద్రోహం కేసులను వెంటనే ఎత్తివేయాలని పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. స్వచ్ఛమైన గాలి మా హక్కు, దేశద్రోహం కేసులు ఎత్తివేయండి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ధర్నా సందర్భంగా మాట్లాడిన మర్రి మహేష్, ఈ దేశంలో స్వచ్ఛమైన గాలి కోరుకోవడం కూడా నేరమా? రోజురోజుకు బీజేపీ కేంద్ర పాలనలో ప్రజాస్వామ్యం కరువవుతోంది. ఇండియా గేట్ వద్ద కాలుష్యానికి వ్యతిరేకంగా శాంతియుత ఆందోళన చేసిన విద్యార్థి సంఘ నాయకులను ఢిల్లీ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, దేశద్రోహం కేసులు మోపడం ప్రజాస్వామ్యంపై ఘాటైన దాడి అని విమర్శించారు. పాలనపై ప్రశ్నలు వేస్తేనే దేశద్రోహం కేసులు పెట్టే పరిస్థితి కేంద్రంలో ఏర్పడిందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల కోసం పని చేయాల్సిన బీజేపీ ప్రభుత్వం, రక్షణ బలగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. దేశంలో పౌర హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన మహేష్, ప్రజలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఈ దుర్వినియోగాన్ని ఖండించాలి. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి, వారిని వెంటనే జైలు నుండి విడుదల చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వంగేటి మోహన్, యూనివర్సిటీ నాయకులు రాజేష్, రాంబాబు, హరిప్రసాద్, జయచందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి

**బీఆర్ఎస్‌వీ నాయకుల నివాళులు**

**హన్మకొండ, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు ఈ రోజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్‌చార్జి కోరపల్లి రాజేష్ సహా పలువురు విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోరపల్లి రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్ చారి త్యాగం ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అమరుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్రం ఎల్లప్పుడు అండగా ఉండాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన అన్ని అమరులకు అత్యంత గౌరవంతో జోహార్లు అర్పించారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం

**సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా ఏసీపీ పి. నరసింహారావు విలువైన సూచనలు**






**హన్మకొండ, 3డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్)లో సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో కార్యక్రమ వివరాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) పి. నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థినులకు వివిధ రకాల సైబర్ నేరాలను ఉదాహరణలతో వివరించారు. సోషియల్ మీడియా మోసాలు, ఫిషింగ్ కాల్స్, డేటా ప్రైవసీ, సైబర్ బుల్లీయింగ్ వంటి అంశాలపై ఆయన అప్రమత్తత సూచనలు ఇచ్చారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పటికీ పంచుకోకూడదని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ టి. మహేందర్ రెడ్డి, టి. సుమన్, డి.వి. ఫణి, కృష్ణవేణి పాల్గొని, సైబర్ నేరాల నుండి రక్షణకు రోజువారీ జీవితంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ వినియోగం, ఫిర్యాదు ప్రక్రియ, డిజిటల్ సేఫ్టీ పద్ధతులు గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, విద్యార్థినులు తమ వ్యక్తిగత డిజిటల్ భద్రతను కాపాడుకోవడంతో పాటు, కుటుంబ సభ్యులు మరియు చుట్టుపక్కల వారికి కూడా సైబర్ అవగాహన కల్పించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే కళాశాలకు వచ్చి విద్యార్థినులకు విలువైన సూచనలు చేసిన ఏసీపీ పి. నరసింహారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సుహాసిని, ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆఫీసర్ డా. సువర్ణ, అధ్యాపక బృందం, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపుపై హైకోర్టు అసహనం



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

జనాభా లేని సామాజిక వర్గానికి సర్పంచ్ స్థానాన్ని ఎలా కేటాయిస్తారని అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు. ఎస్టీ సామాజిక వర్గానికి 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించారని, దీంతో అసలు ఎస్టీ జనాభా లేని పంచాయతీల్లో కూడా సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలు ఎస్టీలకు కేటాయింపబడ్డాయని హైకోర్టులో దాఖలైన పిటిషన్ వరంగల్ జిల్లా కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామంలో కేవలం ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉండగా సర్పంచ్, రెండు వార్డు స్థానాలను వారికి రిజ్వర్. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తక్కలపల్లిలో కేవలం 8 మంది ఎస్టీ ఓటర్లు ఉండగా సర్పంచ్ స్థానాన్ని వారికి రిజర్వ్. వరంగల్ జిల్లా సంగెం మండలం వంజరపల్లిలో ఎస్టీ ఓటరు ఒక్కరూ లేకపోయినా సర్పంచ్ స్థానంతో పాటు మూడు వార్డు మెంబరు స్థానాలను ఆ సామాజిక వర్గానికి రిజర్వ్. నల్గొండ జిల్లా అనుముల మండలం శివాలయం పేరూరు గ్రామంలో ఎస్టీ ఓటర్లు లేకపోయినా సర్పంచ్ స్థానంతో పాటు 4 వార్డు మెంబర్లను రిజర్వ్. వరంగల్ జిల్లా సంగెం మండలం ఆశలపల్లిలో సర్పంచ్, రెండు వార్డు మెంబరు స్థానాలు.. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం భట్ పల్లిలో సర్పంచ్, 6 వార్డు మెంబరు స్థానాలను 2011 జనాభా లేఖల ప్రకారం కేటాయించారని సింగిల్ బెంచ్ న్యాయమూర్తికి వివరించిన పిటిషనర్ తరపు న్యాయవాది ఇరు వర్గాల వాదనలు విని, ఈ అంశంపై ఎలాంటి తీర్పు ఇచ్చినా తీవ్ర గందరగోళానికి దారి తీస్తుందని, దీనిపై డివిజన్ బెంచ్ నిర్ణయం తీసుకోవడమే మంచిదని అభిప్రాయపడుతూ బుధవారం డివిజన్ బెంచ్ ముందుకు పిటిషన్ తీసుకెళ్లాలని సూచించిన సింగిల్ బెంచ్ న్యాయమూర్తి. ఇదే సమయంలో ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజలే లేకుండా, వారికి రిజర్వేషన్ కేటాయించడం నిరుపయోగమని తెలిపిన సింగిల్ బెంచ్ న్యాయమూర్తి టీ.మాధవీదేవి.

## క్రీడాకారున్ని సన్మానించిన హెచ్.వి మంజునాథ్



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరులోని యవనికా హాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్రామీణ క్రీడలలో గణనీయమైన విజయాలు సాధించినందుకు మహమ్మద్ ఫిరోజ్ షేక్‌ను కర్ణాటక క్రీడా రత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా మహదేవపుర నియోజకవర్గ బిజెపి నేత హెచ్. వి మంజునాథ్ కర్ణాటక క్రీడా రత్న అవార్డు అందుకున్న మహమ్మద్ ఫిరోజ్ షేక్‌ను ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా బిజెపి నేత హెచ్.పీ మంజునాథ్, మునిరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు వరంగల్ జిల్లాలో అన్నీ ఏర్పాట్లు పూర్తి

**డిసెంబర్ 11 ఉమ్మడి వరంగల్ జిల్లాలో 28 సెంటర్లో పరీక్ష**

**వరంగల్, 3డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జవహర్ నవోదయ విద్యాలయాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించనున్న రాష్ట్రీయ స్థాయి ప్రవేశ పరీక్ష డిసెంబర్ 13, 2025న ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టనున్నారు. ఈ పరీక్షకు మొత్తం 5,648 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, పరీక్షను సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వరంగల్ జవహర్ నవోదయ విద్యాలయ అధికారులు తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ www.navodaya.gov.in, http://www.navodaya.gov.inలో రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన విద్యార్థులు 9110782213 హెల్ప్‌లైన్ నెంబర్‌కి కాల్ చేసి తమ వివరాలు అందించి హాల్‌టికెట్లను పొందవచ్చని విద్యాలయ ప్రధానాచార్యులు బి. పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# గెలుపు బాటలో 12వ వార్డు సభ్యుడు గొర్రె కుమార్

స్టూల్ గుర్తుకు విశేష స్పందన




**ఎల్కతుర్తి, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

మండలంలోని దామెర గ్రామంలో జరుగుతున్న వార్డు ఎన్నికల్లో స్టూల్ గుర్తుతో పోటీ చేస్తున్న 12వ వార్డు సభ్యుడు గొర్రె కుమార్ విజయం దిశగా దూసుకెళ్తున్నారని స్థానిక ఓటర్లలో ఉత్సాహం కనిపిస్తోంది. గ్రామంలో గడిచిన కొన్ని రోజులుగా జరిగిస్తున్న ప్రచారం, ఇంటింటి పర్యటనలు, ప్రజలతో మమేకమవుతూ చేస్తున్న వివరణల కారణంగా ఆయనకు భారీ మెజారిటీ వచ్చే అవకాశం ఉన్నదని ఓటర్లు అభిప్రాయ పడుతున్నారు. గ్రామ అభివృద్ధిపట్ల, ప్రజా సేవ పట్ల తనకున్న నిబద్ధతను తెలియజేస్తూ వార్డు సభ్యుడు గొర్రె కుమార్ మాట్లాడుతూ ు గ్రామ ప్రజలు నాపై చూపుతున్న విశ్వాసాన్ని నిలబెట్టుకోడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. సమస్యలు వచ్చినప్పుడల్లా వెంటనే స్పందించి పరిష్కారం చూపడం నా బాధ్యత. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను ఎవరూ కోల్పోకుండా ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తాను, అని చెప్పారు. అలాగే, గ్రామంలో నిరుద్యోగ యువతకు మార్గదర్శనం, పలువురు కుటుంబాల ఆర్థిక పురోభివృద్ధికి సహకారం, వృద్ధులు%-%వికలాంగుల సంక్షేమ పథకాలు, శుభ్రత%-%మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంకల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లను కోరుతూ ఆయన అన్నారు ు నేను ప్రజల మధ్యే పెరిగిన వాడిని. మీ సమస్యలు తెలిసిన వాడిని. సేవా భావంతో పనిచేసే, గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే నాయకుడిని గెలిపించాలి. మీ ఒక్కో ఓటు నాకు శక్తి, ధైర్యం. దయచేసి స్టూల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును ఇచ్చి సేవ చేసే అవకాశం ఇవ్వండి, అని వినయపూర్వకంగా అభ్యర్థించారు. దామెర గ్రామం మొత్తం ఎన్నికల పట్ల ఆసక్తితో ఉన్న వేళ, గొర్రె కుమార్ ప్రచారానికి పెరుగుతున్న ప్రజాదరణ స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ చేతుల మీదుగా పింగళి కళాశాల అంతర్జాతీయ పరిశోధన గ్రంథావిష్కరణ



**హన్మకొండ, 3డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

పింగళి ప్రభుత్వ కళాశాల నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన పరిశోధన పత్రాలను సమగ్రపరిచిన ప్రత్యేక అంతర్జాతీయ పీర్%-%రివ్యూడు పరిశోధన గ్రంథాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పింగళి కళాశాల పరిశోధనాభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను అభినందించారు. సెప్టెంబర్‌లో 65 పరిశోధన పత్రాలతో తొలి వాల్యూమ్ విడుదలైనట్లు, తాజాగా 55 పత్రాలను కలిగి ఉన్న రెండో వాల్యూమ్‌ను అంతర్జాతీయ పీర్%-%రివ్యూడు జర్నల్‌లో ప్రచురించామని తెలిపారు. వాణిజ్యం మరియు నిర్వహణ రంగాల్లో కృత్రిమ మేధస్సు తెస్తున్న మార్పులు, వాటి వల్ల ఉద్భవిస్తున్న అవకాశాలు%-%సవాళ్లను అర్థం చేసుకోవడంలో ఈ గ్రంథం విలువైన శాస్త్రీయ వనరుగా నిలుస్తుందని వీసీ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ, మానవ వనరుల నిర్వహణ, బ్యాంకింగ్, ఆర్థిక నివేదికల విశ్లేషణ వంటి విభిన్న విభాగాలకు ఈ పరిశోధన సంకలనం ఉపయోగపడుతుందన్నారు. విధాన పరమైన నిర్ణయాల రూపకల్పనలో కృత్రిమ మేధస్సు పాత్రను స్పష్టంగా ప్రతిబింబించడం ఈ ప్రచురణల ప్రధాన ఉద్దేశ్యమని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు డాక్టర్ ప్రశాంతి, రత్నమాల, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 4న విశ్వవిద్యాలయంలో దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం

**హన్మకొండ, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



విశ్వ విద్యాలయ సెనెట్ హాల్‌లో డిసెంబర్ 4 (గురువారం) ఉదయం 10.30 గంటలకు "ఇంటర్నేషనల్ డే అఫ్ పర్సన్స్ విత్ డిసబిలిటీస్" సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ సెల్ ఫర్ డిఫరెంట్లి అబ్లేడ్ పర్సన్స్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, తెలంగాణ వికలాంగులు కోఆపరేటివ్ చైర్మన్ ముత్తినేని వీరయ్య విశిష్ట అతిథిగా పాల్గొననున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, యు.జి.సి. సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, పాలక మండలి సభ్యురాలు కే. అనితారెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని డాక్టర్ ఎ. రాజు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల్లో న్యాయం జరుగుతుందనే నమ్మకం పెంచాలి




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ప్రతి పౌరుడు ు ఇక్కడ న్యాయం జరుగుతుందని నమ్మకంతో వెళ్లాలి అని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ ప్రాంగణాన్ని ప్రారంభించారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్టేషన్ పరిసరాలు, రికార్డులు, ప్రజా సేవా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ు పోలీసులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రౌడీషీటర్లు, నేరస్థుల పట్ల మేతక ధోరణి అనుసరించకూడదని, ఫిర్యాదు చేసిన వెంటనే తక్షణ స్పందన ఇవ్వడం ద్వారా ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ ఎంతో ముఖ్యమని, దీనిద్వారా నేరస్థుల్లో భయం, ప్రజల్లో భరోసా పెరుగుతుందని తెలిపారు. కమిషనర్ సందర్శన చివరగా స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏఎస్పీ శు భం ప్రకాష్, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్ఐలు, ఇతర పోలీసులు పాల్గొన్నారు.



## కేయూ క్యాంపస్ నెట్‌వర్కింగ్ వ్యవస్థ ఆధునికీకరణకు బీఎస్ఎన్ఎల్‌కు వర్క్ ఆర్డర్



**హన్మకొండ, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

విశ్వవిద్యాలయ కాంపస్ నెట్‌వర్కింగ్ వ్యవస్థను ఆధునికీకరించి, మరింత సమర్థవంతంగా మార్చేందుకు కాకతీయ విశ్వవిద్యాలయం భారత ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు వర్క్ ఆర్డర్‌ను జారీ చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. బీఎస్ఎన్ఎల్ నుంచి జనరల్ మేనేజర్ అరవింద్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి. కిషన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్, రజనికర్ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్‌లతో పాటు, విశ్వవిద్యాలయ తరపున రూసా నోడల్ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. బి. రమ, కాంపస్ నెట్‌వర్కింగ్ సంచాలకులు డా. డి. రమేష్ పాల్గొన్నారు. వారి సమక్షంలో వర్క్ ఆర్డర్‌కు సంబంధించిన విధులు, విధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించగా, సమావేశానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం హాజరయ్యారు. రూసా నిధులతో విశ్వవిద్యాలయ కే - హబ్ లో స్టార్ట్అప్స్, అంకుర సంస్థలను ప్రోత్సహించడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, క్యాంపస్‌లో ఇంటర్నెట్ సదుపాయాలను మరింత మెరుగుపరచడం, రూసా అనుమతి పొందిన ప్రాజెక్టులు, ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న రీసెర్చ్ ప్రాజెక్టులకు అవసరమైన నెట్‌వర్క్ మద్దతును విస్తరించడం ఈ వర్క్ ఆర్డర్ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. క్యాంపస్ నెట్‌వర్కింగ్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు బీఎస్ఎన్ఎల్ సహకారంతో రూ. 1 కోటి 29 లక్షలు వెచ్చించనున్నట్లు రిజిస్ట్రార్ రామచంద్రం పేర్కొన్నారు.

## ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సంజయ్ సావంత్ మృత్యువు

**హైద్రాబాద్, 3డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



ఎల్బీనగర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై సంజయ్ సావంత్ (58) అకస్మికంగా మరణించారు. స్టేషన్ బ్యారక్‌లో రాత్రి నిద్రకు ఉపక్రమించిన ఆయన, ఉదయం మంచం మీద అపస్మారక స్థితిలో కనిపించడంతో సహచర పోలీసులు వెంటనే ఆయనను కామినేని ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చేరుకునే సరికి వైద్యులు ఆయనను మృతిగా ప్రకటించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం గుండెపోటు కారణంగా మృతి జరిగినట్టుగా డ్యూటీ డాక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సంజయ్ సావంత్ 1989లో కానిస్టేబుల్‌గా పోలీస్ విభాగంలో చేరి, 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో ఏఎస్సైగా, 2023లో ఎస్సైగా వరుసగా పదోన్నతులు పొందారు. ఎస్సైగా పదోన్నతి పొందిన అనంతరం ఆయన ఎల్బీనగర్ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యి గత రెండేళ్లుగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ ఘటనతో పోలీసు శాఖలో విషాదం నెలకొంది.

## మేడారం జాతరకు విద్యుత్ ఏర్పాట్లు వేగవంతం

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సమీక్ష



**మేడారం, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

మేడారం కుంభమేళా జాతరకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ తెలిపారు. బుధవారం ములుగు సర్కిల్ పరిధిలోని మేడారం 33/11 కెవి సబ్‌స్టేషన్ వద్ద అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో కలిసి విద్యుత్ పనుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 8 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు పూర్తయ్యాయని, భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని 70 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. మొత్తం 25 కిలోమీటర్ల మేర లైన్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 20వ తేదీలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీపడకూడదని, భక్తులకు ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు జంపన్న వాగు వద్ద తొలిసారిగా చేపట్టిన 6 టవర్ పోల్స్ నిర్మాణంలో నాలుగు టవర్లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న నార్లాపూర్ 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి, ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. అదేవిధంగా పస్రా సెక్షన్ ఆఫీస్‌లో నిర్మిస్తున్న కంట్రోల్ రూం, డ్యూటీ రూం పనులను కూడా ఆయన సమీక్షించారు. గట్టమ్మ ఆలయం సమీపంలో నిర్మిస్తున్న కొత్త 33/11 కెవి సబ్‌స్టేషన్ జాతర ప్రారంభానికి ముందు తప్పకుండా సిద్ధంగా ఉండాలని సూచించారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే సమ్మక్క%-%సారలమ్మ గద్దెల వద్ద కవర్డ్ కండక్టర్ ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. లక్షలాది భక్తులు విచ్చేసే మేడారం జాతర విజయవంతం కావడంలో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల ప్రతి పని సమయానికి, నాణ్యతతో పూర్తవాలి అని సీఎండీ వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఈ ఆనందం, డి.ఇలు సదానందం, పురుషోత్తం, ఏడీఈలు రాజేష్, వేణుగోపాల్, సందీప్ పాటిల్, ఈఈ సివిల్ వెంకట్ రామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవింగ్‌పై వరంగల్ ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు : ఆరుగురికి జైలు

**వరంగల్, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 41 మందిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయాణ పర్యవేక్షణలో కోర్టుకు హాజరుపర్చారు. మేజిస్ట్రేట్ కె. లక్ష్మినారాయణ విచారణ చేపట్టి వారిలో బండి కుమార్ (మొగుల్లపల్లి, భూపాలపల్లి), నరిగే ధర్మరాజు (గూడూరు, హన్మకొండ), అచ్చ రాజు (రామన్నపేట, వరంగల్), గోగుల రాజు (కరీమాబాద్, వరంగల్), నౌఫాల్ (కేరళ), మచ్చ మహేష్ (ఉర్సు, వరంగల్)లకు రెండు రోజుల జైలు శిక్ష విధించి హుజురాబాద్ సబ్‌జైలుకు పంపించారు. మిగతా 35 మందికి మొత్తం రూ.33,700 జరిమానా విధించారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన ఒకవ్యక్తికి రూ.500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు.

# వ్యాధినిరోధక టీకా కేంద్రాలపై డీఎంహెచ్ఓ ఆకస్మిక పరిశీలన




### గర్భిణీలు, చిన్నారులకు టీకాలు ం పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలు వివరించాలని ఆదేశాలు

**హన్మకొండ, డిసెంబర్ 3 (జై భీమ్ న్యూస్)**

ప్రతి బుధవారం నిర్వహించే వ్యాధినిరోధక టీకా కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు తప్పనిసరిగా టీకాలు అందించడంతో పాటు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కీలక సూచనలు ఇవ్వాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఏ. అప్పయ్య సూచించారు. బుధవారం ఆయన లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎనిమిది టీకా సెంటర్లను అప్రతీక్షితంగా సందర్శించి పరిశీలించారు. గాంధీనగర్ అంగన్వాడి సెంటర్, గోపాలపూర్ వార్డ్ ఆఫీస్, గణేష్‌నగర్ అంగన్వాడి సెంటర్‌లలో జరుగుతున్న టీకా కార్యక్రమాలను ప్రత్యక్షంగా సమీక్షించిన ఆయన, ప్రతి కేంద్రంలో వ్యాక్సినేషన్ వ్యూ లిస్ట్, టీకా పొందిన లబ్ధిదారుల సంఖ్య, వారికి వివరించాల్సిన 'ఫోర్ కీ మెసేజెస్', ఏఈఎఫ్ఐ కిట్‌ల అందుబాటు, కోల్డ్ చైన్ నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించారు. ఈ కేంద్రాల్లో మొత్తం 26 మందికి 35 డోసులు అందించినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు.

**ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కల్పించాలి : డీఎంహెచ్ఓ**

గర్భిణీలు నమోదు అయ్యిన దశ నుంచి ప్రసవం వరకు వారికి అవసరమైన జాగ్రత్తలు వివరించాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా నమ్మకం కల్పిస్తూ కౌన్సిలింగ్ చేయాలని డా. అప్పయ్య సూచించారు. సిబ్బంది కోరిన కొత్త హబ్ కట్టర్లు, వ్యర్థాల నిర్వహణ కోసం రెడ్%-%బ్లాక్ బ్యాగులు త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని ఆయన హామీ ఇచ్చారు. అదే రోజున గోపాలపూర్‌లోని మహి మల్టీ స్పెషాలిటీ క్లినిక్‌ను స్థానిక వైద్యాధికారి డా. హైదర్‌తో కలిసి డీఎంహెచ్ఓ పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైన అనుమతులు, లైసెన్సులు పరిశీలించిన ఆయన, కంట్రోల్ అథారిటీ విధించిన నిబంధనల మేరకు మెడికల్ షాపుల్లో ఎంటీపీ కిట్లు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని స్పష్టం చేశారు. అమ్మినట్లయితే వాటిని తప్పనిసరిగా నిర్దిష్ట రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

# జర్నలిస్టుల మహా ధర్నా ఘన విజయం




### పన్నెండేళ్లుగా కొనసాగుతున్న సమస్యల పరిష్కారానికి జర్నలిస్టుల ఏకగ్రీవ డిమాండ్

**హైద్రాబాద్, డిసెంబర్ 3 (జై భీమ్ న్యూస్)**

పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మాసాబ్‌ట్యాంక్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన జర్నలిస్టుల మహా ధర్నా అప్రతిహతంగా విజయవంతమైంది. రాష్ట్ర రాజధాని నుంచి మాత్రమే కాకుండా, తెలంగాణ నలుమూలల నుండి వేలాదిమంది జర్నలిస్టులు భారీగా తరలివచ్చి పాల్గొనడం విశేషం. వారి నినాదాలతో మహానగర రహదారులు మార్మోగాయి. సమాచార శాఖ చరిత్రలో ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఒకచోట చేరి ధర్నా చేయడం ఇదే మొదటిసారి అని పోలీసు అధికారులతో పాటు పలువురు సీనియర్ పాత్రికేయులు వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాల ఏకమై మద్దతు – ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలు ం తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న%-%మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ, జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నాలో పాల్గొన్నాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్నపత్రికల సంఘం అధ్యక్ష%-%ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష%-%ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష%-%ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్. హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష%-%ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, మధు గౌడ్, ఫైసల్, హెచ్‌యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు పాల్గొని మాట్లాడారు. వారి వ్యాఖ్యల్లో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, మీడియా వర్కర్ల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వరంగల్ డిజిటల్ అభివృద్ధిపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ డా. కడియం కావ్య

**న్యూఢిల్లీ, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లో డిజిటల్ సేవల విస్తరణకు కేంద్రం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. 5%+% సేవల విస్తరణ, పోస్టల్ సేవల డిజిటలీకరణ, డిజిటల్ సాక్షరత పెంపు, సైబర్ భద్రత బలోపేతంపై కేంద్రం వివరణ ఇవ్వాలని ఆమె ప్రశ్నించారు. దీనికి స్పందించిన కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు 209 బీటీఎస్ టవర్లు ఏర్పాటు చేయబడ్డాయని, దీని వల్ల 5జి సేవలు వేగంగా విస్తరించనున్నాయని తెలిపారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా దేశవ్యాప్తంగా 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయని చెప్పారు. పీఎంజీదిశా పథకం కింద దేశవ్యాప్తంగా 6.39 కోట్ల మంది డిజిటల్ శిక్షణ పొందగా, తెలంగాణలో 12.10 లక్షల మంది, వరంగల్ జిల్లాలో 43,382 మంది శిక్షణ పొందినట్లు మంత్రి వివరించారు. మొత్తం 4.39 లక్షల సీసీలు ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాయని తెలిపారు. సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు సెర్ట్%-%ఇన్ ద్వారా హెచ్చరికలు, శిక్షణా కార్యక్రమాలు, సైబర్ స్వచ్ఛత కేంద్రం చేపడుతున్న చర్యలు కీలకమని చెప్పారు. ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు. వరంగల్ డిజిటల్ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని కోరుతూ లోక్‌సభలో ఆమె ప్రస్తావించారు.



# రైస్ మిల్లర్లు ధాన్యంలో తరుగును తీయొద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

రైతులు విక్రయించిన ధాన్యంలో తరుగు తీయకుండా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దింపుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కస్టమ్ మిల్లింగ్ రైస్, ధాన్యం కొనుగోలు అంశాలు, జిల్లాలోని ధాన్యం కోనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించినప్పుడు రైస్ మిల్లర్లు ధాన్యపు బస్తాలలో ఎక్కువగా తరుగు తీస్తున్నారని, తరుగు తీస్తుండడంతో నష్టపోతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన అంశంపై పౌరసరఫరాలు శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం కేటాయించిన ప్రకారం మిల్లర్లు నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యం చేరుకున్నారా అని, ఏ మిల్లుకు ఎంత ధాన్యం కేటాయించారు అనే వివరాలు తెలుసా అని మిల్లర్లను కలెక్టర్ అడిగారు. మిల్లులకు కేటాయింపు ప్రక్రియ ఎలా చేస్తున్నారు అని అధికారులను అడిగి తెలుసుకున్నాను. రైతులు విక్రయించిన ధాన్యంలో ఎందుకు తరుగు తీస్తున్నారని మిల్లర్లను అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యంలో ఎక్కువ తరుగును తీస్తున్నారనే విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తరుగు లేకుండా ధాన్యపు బస్తాలను రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద దింపుకోవాలన్నారు. తరుగుతో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెట్టొద్దన్నారు. సన్న, దొడ్డు రకాలు అనే వ్యత్యాసం లేకుండా ధాన్యాన్ని మిల్లర్లు దింపుకోవాలన్నారు. 2024- 25 నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యాన్ని మిల్లర్లు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మిల్లర్లు ధాన్యం దింపిన వెంటనే ఆన్లైన్లో అక్నాలెడ్జ్మెంట్ను ఇవ్వాలన్నారు. జిల్లాలో ఏ మిల్లుకు ఎంత ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కు ఇచ్చారనే వివరాల జాబితా ను మిలర్ల కు అందజేయాలన్నారు. ధాన్యం కేటాయింపు పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. ఏయే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏయే మిల్లులకు అలాట్ అయ్యాయనే వివరాలు మిల్లర్లకు తెలియాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎండి. వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ఆంధ్రాను వణికిస్తున్న స్క్రబ్ టైఫస్

### నల్ల పురుగు కాటు ప్రాణాంతకం

**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతూ ప్రజల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. మనం పనిలో ఉన్నప్పుడో, నిద్రలో ఉన్నప్పుడో చట్టుక్కున కుట్టేసి గుర్తుపట్టనంత చిన్నగా జారిపోతున్న ఈ నల్లిని పోలిన పురుగు కాటు మొదట చీమకాటో, దోమకాటో అనిపిస్తుంది. దద్దుర్లు వచ్చాయి%ొ% తగ్గిపోతాయేమో అనుకునేంత చిన్న విషయం కాదు ఇది. చిగ్గర్ మైట్ అనే ప్రమాదకర కీటకం కాటు అయితే మాత్రం పరిస్థితి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఢిల్లీ, తమిళనాడులో హడలెత్తించిన స్క్రబ్ టైఫస్ ఇప్పుడు ఆంధ్రాలో విజృంభిస్తోంది. విజయనగరంలో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఒక మహిళ మృతి చెందడం, రాష్ట్రవ్యాప్తంగా పాజిటివ్ కేసులు పెరుగుతుండడం ప్రజల్లో మరింత భయాందోళనలకు కారణమవుతోంది. తేమ ఎక్కువగా ఉండే పచ్చికబయళ్లు, పొదలు, అడవి అంచులు వంటి ప్రాంతాల్లో ఉండే చిగ్గర్ మైట్ కుట్టినప్పుడు ఈ వ్యాధి సోకుతుంది. కీటకం శరీరంపై లాలాజలం విడుదల చేసే సమయంలో బాక్టీరియా రక్తంలోకి చేరి ఇన్‌ఫెక్షన్ వేగంగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి మనుషుల నుండి మనుషులకు నేరుగా వ్యాపించదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. కీటకం కుట్టిన చోట దద్దుర్లు, ఎరుపు చారలు, నల్లటి మచ్చ (ఎస్కార్) ఏర్పడటం స్క్రబ్ టైఫస్‌కు ప్రధాన లక్షణంగా గుర్తిస్తున్నారు. అలాగే జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులు, వాంతులు, వికారము, పొడి దగ్గు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స ప్రారంభిస్తే స్క్రబ్ టైఫస్ పూర్తిగా నయం అవుతుంది. కానీ జ్వరం తగ్గకపోవడం, శరీరంపై నల్లటి మచ్చలు ఏర్పడటం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంటచేలు, పొదలు, తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తిరిగే రైతులు, కూలీలు, పిల్లలు ఈ వ్యాధికి అత్యంత రిస్క్‌లో ఉండటంతో జాగ్రత్తలు తప్పనిసరి. ఇలాంటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు చేతులు%-%కాళ్లు పూర్తిగా కప్పే దుస్తులు ధరించడం, ఇంటి చుట్టుపక్కల పొదలు, చెత్తను శుభ్రం చేయడం, బయట నుంచి వచ్చాక దుస్తులను వేడి నీటితో ఉతకడం అత్యవసరం. శరీరంపై అనుమానాస్పద నల్లటి మచ్చలు కనిపించినా, జ్వరం తగ్గకపోయినా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్యశాఖ పిలుపునిస్తోంది. స్క్రబ్ టైఫస్ చికిత్సలో ఆలస్యం ప్రాణాంతకమవుతుందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# హథిరాం (అంబా) నాయక్ తండాలో ఎస్టీ మహిళా రిజర్వేషన్‌కు అనుగుణంగా లూనావత్ రజిత నామినేషన్

### సర్పంచ్ పదవికి తొలి నామినేషన్ దాఖలు
### గ్రామస్థుల నుండి మంచి స్పందన

**అక్కన్నపేట, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



అక్కన్నపేట మండలం, హుస్నాబాద్ విభాగం, సిద్దిపేట జిల్లా హథిరాం (అంబా) నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఈసారి ఎస్టీ మహిళా రిజర్వేషన్ రావడంతో, గ్రామానికి చెందిన లూనావత్ రజిత (భర్త లూనావత్ తిరుపతి–గాసిరాం) తన మొట్టమొదటి నామినేషన్ను అధికారికంగా దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువతతో పాటు రజిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆమె సొంత అన్న లూనావత్ దేవరాజు ప్రత్యేకంగా హాజరై, తన అక్కకు పూర్తి మద్దతు తెలిపారు. గ్రామస్థుల అభిరుచి, నాయక్ తండా అభివృద్ధి, తండాకు తగిన సౌకర్యాల కోసం పోరాడగల నాయకత్వం ఉందనే నమ్మకంతో రజిత నామినేషన్ ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఘనంగా అమరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సభ

పాల్గొన్న ఉద్యమకారులు, ప్రజాసంఘాలు

**హైద్రాబాద్, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

అమరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సభ బ్రహ్మాండంగా, ఘనతవహిస్తూ జరిగింది. వేలాదిమంది ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ కవిత, ఐఏఎస్ అధికారిణి చిరంజీవులు, బీసీ రాష్ట్ర నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, టియూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి, టియూఎఫ్ చైర్మన్ చీమ శ్రీనివాస్, తెలంగాణ విఠల్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 18కు పైగా సంఘాలు ఈ కార్యక్రమానికి హాజరై వర్ధంతి సభను విజయవంతం చేశాయి. టియూజేఏసీ తరపున సిరిసిల్ల యూనిట్ నుండి అధ్యక్షురాలు చిలుక శారదక్క, ప్రధాన కార్యదర్శి లాలా దేవక్క మొదటి స్థానంలో నిలిచారు. తర్వాత సికింద్రాబాద్ అడ్డగుట్ట నుండి డి. వెంకట్ లక్ష్మీ, వి. అరుణ, ఎస్. ఉమా, బి. లక్ష్మీ, జిపి కమల, ఎల్. స్వరూప పాల్గొన్నారు. అలాగే భద్రాచలం, కొత్తగూడెం, నాగులమీరా, భద్రూ, గాన్సి అక్క, మహబూబ్‌నగర్ నుండి ఏకాంతమ్మ, శంకర్ తదితరులు కూడా హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్, కమ్మం, సూర్యాపేట, హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు విచ్చేశారు. వీరి నాయకత్వంలో రాష్ట్ర వైస్ చైర్మన్ అనుముల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్.కె. ఫుక్రుద్దీన్, మోత్కూరు మల్లేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు గంధమల యాదగిరి, పి. జయకృష్ణ, సినీ డైరెక్టర్ గిరిబాబు, డప్పుదళ నాయకులు పరశురాం, కళాకారుడు సురేష్, యాదాద్రి భువనగిరి నుండి రక్తదానం చేసిన గండమళ్ళ శ్రీనివాస్, గానకోకిల సుగుణక్క, కళాకారిణులు దోమ చంద్రకళ, రేణుక, రాదా, అలాగే కరీంనగర్ నుండి హసీనా, ఝాన్సీ లక్ష్మీ, సబిత, మంజులత, రాజ్వాన, మమత, పి.లక్మలు పాల్గొన్నారు. సభలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది భద్రాచలం గాయని మాంగి మేడమ్ హాజరు కావడం. సగం అంధురాలు అయినప్పటికీ రాత్రివేళ ఎల్బీనగర్ వరకు చేరుకుని అమరుడికి నివాళులర్పించడం సభలో ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. నేషనల్ జానపద అవార్డు గ్రహీత కొమ్మురం కూడా విచ్చేసి కార్యక్రమానికి మరింత విశిష్టతను చేర్చారు. ఈ వేదికపై నుండి టియూజేఏసీ ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచింది. అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపునివ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఉద్యమకారునికి






250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల రూ.25,000 గౌరవవేతనం అందించాలని డిమాండ్ చేసింది. అలాగే 100 ఎకరాల్లో అమరుల స్మృతి వనం ఏర్పాటు చేయాలని, 2,000 మంది కళాకారులను సారధి సంస్థలో చేర్చాలని కోరింది. డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, లేని పక్షంలో తీవ్ర పోరాటాలు ప్రారంభించాల్సివస్తుందని టియూజేఏసీ నాయకత్వం హెచ్చరించింది. ఎవరైనా పేర్లు పొరపాటున మరిచిపోయినా అన్యదా భావించరాదు. వచ్చిన ప్రతిఒక్కరికీ టియూజేఏసీ తరపున హృదయపూర్వక వందనాలు, అని చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రకటించారు. కార్యక్రమాన్ని టియూజేఏసీ రాష్ట్ర చైర్మన్ భో గే పద్మ విజయవంతంగా నిర్వహించారు. అమరుడు శ్రీకాంత్ చారి స్ఫూర్తిని మరోసారి ప్రజల హృదయాల్లో నింపుతూ ఈ వర్ధంతి సభ ఘనవిజయంతో ముగిసింది.

## భద్రకాళి సొసైటీ కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నాగరాజుకు వినతి పత్రం అందజేత



**హన్మకొండ, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

1వ డివిజన్ పరిధిలోని భద్రకాళి నింసిటీ కాలనీ, గణపతి నగర్ సాలీ గుట్ట ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రాథమిక సౌకర్యాల లోపాలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ భద్రకాళి డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కాలనీ ప్రజల తరఫున వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకి సమగ్ర వినతిపత్రం సమర్పించారు. సొసైటీ నాయకులు మాట్లాడుతూ సొసైటీ కాలనీ%–%ముచ్చర్ల రోడ్%–%కేయూ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుటి ప్రాంతాల్లో సీసీ రోడ్లు లేక రాకపోకలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. సాలీ గుట్టకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వర్షాకాలంలో మట్టి, చెరువుల్లో నడవాల్సిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. కాలనీలోని పాత డ్రైనేజీలు మూసుకుపోవడంతో మురికినీరు రోడ్లపైకి చేరి దుర్వాసన, దోమల సమస్యలు పెరిగి ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. తాగునీటి సరఫరా సక్రమంగా లేక మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, చెత్తబండి సమయానికి రాకపోవడం వల్ల పరిశుభ్రత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళ వీధిదీపాలు లేక కాలనీలో అంధకారం నెలకొని మహిళలు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సొసైటీ కాలనీ, సాలీ గుట్ట ప్రజలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, తాగునీటి పైపులు, వీధిదీపాల ఏర్పాటు, చెత్తబండి నియమిత సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలను వెంటనే కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజును సొసైటీ సభ్యులు కోరారు. మా పిల్లలు, పెద్దలు, మహిళలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వ సహాయం అత్యవసరం అని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు అనుకంటి శంకర్, జనరల్ సెక్రటరీ తిప్పాని రాజేందర్, కోశాధికారి బానోత్ రాజు, వైస్ ప్రెసిడెంట్ బైనా రాజు, జాయింట్ సెక్రటరీ శెట్టి నరేందర్, ఈసీలు అనంతగిరి శ్రీధర్, వెంకన్న శ్రీనివాస్, జంగా శ్రీకర్, జెలికపు తిరుపతి, ఈద శ్రీహరి, గన్నరాజు, చింతకుంట్ల రవి,కూచన జనార్దన్, ఇతర సభ్యులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అధికారులను నిరంతరం ఫాలోఅప్ చేస్తామని సొసైటీ నేతలు స్పష్టం చేశారు.

## హుస్నాబాద్‌లో రూ. 262.78 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన





**హైద్రాబాద్, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కార్యక్రమం భాగంగా మొత్తం రూ. 262.78 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేసే ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రూ. 44.12 కోట్ల అంచనా వ్యయంతో హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం, రూ. 45.15 కోట్లతో ఏటీసీ (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్) ఏర్పాటు, రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు, రూ. 8.60 కోట్లతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఆర్టీఏ యూనిట్ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా, భారీ రహదారి మౌలిక వసతుల భాగంగా హుస్నాబాద్ అర్బన్ – కొత్తపల్లి ప్యాకేజీ–1లో రూ. 86 కోట్ల వ్యయంతో 4 లేన్ల రహదారి నిర్మాణానికి, అలాగే హుస్నాబాద్ – అక్కన్నపేట మధ్య మరో 4 లెన్ల రహదారి నిర్మాణానికి రూ. 58.91 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యాక ప్రాంతీయ అనుసంధానం మెరుగై, రవాణా సౌకర్యాలు విస్తృతంగా పెరగనున్నాయని అధికారులు వెల్లడించారు. హుస్నాబాద్ అభివృద్ధి దిశగా ఈ భారీ ప్యాకేజీ కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా అమరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సభ

పాల్గొన్న ఉద్యమకారులు, ప్రజాసంఘాలు



**హైద్రాబాద్, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

అమరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సభ బ్రహ్మాండంగా, ఘనతవహిస్తూ జరిగింది. వేలాదిమంది ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ కవిత, ఐఏఎస్ అధికారిణి చిరంజీవులు, బీసీ రాష్ట్ర నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, టియూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి, టియూఎఫ్ చైర్మన్ చీమ శ్రీనివాస్, తెలంగాణ విఠల్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 18కు పైగా సంఘాలు ఈ కార్యక్రమానికి హాజరై వర్ధంతి సభను విజయవంతం చేశాయి. టియూజేఏసీ తరపున సిరిసిల్ల యూనిట్ నుండి అధ్యక్షురాలు చిలుక శారదక్క, ప్రధాన కార్యదర్శి లాలా దేవక్క మొదటి స్థానంలో నిలిచారు. తర్వాత సికింద్రాబాద్ అడ్డగుట్ట నుండి డి. వెంకట్ లక్ష్మీ, వి. అరుణ, ఎస్. ఉమా, బి. లక్ష్మీ, జిపి కమల, ఎల్. స్వరూప పాల్గొన్నారు. అలాగే భద్రాచలం, కొత్తగూడెం, నాగులమీరా, భద్రూ, గాన్సి అక్క, మహబూబ్‌నగర్ నుండి ఏకాంతమ్మ, శంకర్ తదితరులు కూడా హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్, కమ్మం, సూర్యాపేట, హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు విచ్చేశారు. వీరి నాయకత్వంలో రాష్ట్ర వైస్ చైర్మన్ అనుముల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్.కె. ఫుక్రుద్దీన్, మోత్కూరు మల్లేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు గంధమల యాదగిరి, పి. జయకృష్ణ, సినీ డైరెక్టర్ గిరిబాబు, డప్పుదళ నాయకులు పరశురాం, కళాకారుడు సురేష్, యాదాద్రి భువనగిరి నుండి రక్తదానం చేసిన గండమళ్ళ శ్రీనివాస్, గానకోకిల సుగుణక్క, కళాకారిణులు దోమ చంద్రకళ, రేణుక, రాదా, అలాగే కరీంనగర్ నుండి హసీనా, ఝాన్సీ లక్ష్మీ, సబిత, మంజులత, రాజ్వాన, మమత, పి.లక్మలు పాల్గొన్నారు. సభలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది భద్రాచలం గాయని మాంగి మేడమ్ హాజరు కావడం. సగం అంధురాలు అయినప్పటికీ రాత్రివేళ ఎల్బీనగర్ వరకు చేరుకుని అమరుడికి నివాళులర్పించడం సభలో ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. నేషనల్ జానపద అవార్డు గ్రహీత కొమ్మురం కూడా విచ్చేసి కార్యక్రమానికి మరింత విశిష్టతను చేర్చారు. ఈ వేదికపై నుండి టియూజేఏసీ ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచింది. అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపునివ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల రూ.25,000 గౌరవవేతనం అందించాలని డిమాండ్ చేసింది. అలాగే 100 ఎకరాల్లో అమరుల స్మృతి వనం ఏర్పాటు చేయాలని, 2,000 మంది కళాకారులను సారధి సంస్థలో చేర్చాలని కోరింది. డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, లేని పక్షంలో తీవ్ర పోరాటాలు ప్రారంభించాల్సివస్తుందని టియూజేఏసీ నాయకత్వం హెచ్చరించింది. ఎవరైనా పేర్లు పొరపాటున మరిచిపోయినా అన్యదా భావించరాదు. వచ్చిన ప్రతిఒక్కరికీ టియూజేఏసీ తరపున హృదయపూర్వక వందనాలు, అని చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రకటించారు. కార్యక్రమాన్ని టియూజేఏసీ రాష్ట్ర చైర్మన్ భో గే పద్మ విజయవంతంగా నిర్వహించారు. అమరుడు శ్రీకాంత్ చారి స్ఫూర్తిని మరోసారి ప్రజల హృదయాల్లో నింపుతూ ఈ వర్ధంతి సభ ఘనవిజయంతో ముగిసింది.

## గురుకుల పాఠశాలపై కలెక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ

అపరిశుభ్ర నిర్వాహణపై ఆగ్రహం

ప్రిన్సిపాల్, డిప్యూటీ వార్డెన్‌కు మెమోలు జారీకి ఆదేశాలు





**వరంగల్, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

ములుగు రోడ్ అరెపల్లిలోని పాఖాల కొత్తగూడ ప్రాంతంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర విభాగాలను వివరంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర కిరాణా సరుకుల నాణ్యతను పరిశీలించడంతో పాటు విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని కూడా పరీక్షించారు. పాఠశాల స్టోర్ నిర్వహణ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటం, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయకపోవడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై డిప్యూటీ వార్డెన్‌ను ప్రశ్నించిన ఆమె, ప్రిన్సిపాల్, డిప్యూటీ వార్డెన్‌లకు మెమోలు జారీ చేయాలని డిబిసిడిఓకి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి, చదువుకు ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని, వారికి మెనూ ప్రకారం పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని సూచించారు. తనిఖీ సందర్భంగా, కలెక్టర్ పలు సబ్జెక్టులలో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి, ఉంటే కంప్లైంట్స్ బాక్స్‌లో వ్రాసి వేయాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు డిబిసిడిఓ పుష్పలత తదితర అధికారులు కూడా ఉన్నారు.

## సంగారెడ్డి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్

విద్యార్థుల మధ్య పరస్పరం గొడవ

**సంగారెడ్డి,డిసెంబరు3 (జై భీమ్ న్యూస్) :**

సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ ని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. ఎందుకు ర్యాగింగ్ చేస్తున్నారంటూ సీనియర్స్ పై విద్యార్థి సోదరుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆగ్రహంతో శాంతినగర్ లోని విద్యార్థి ఇంటికి వెళ్లి మరి సీనియర్స్ దాడి చేశారు. దీంతో సీనియర్లు, జూనియర్ల మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ గ్యాంగ్ వార్ లో ఓ విద్యార్థికి చేయి విరిగగా, మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. అయితే, ఈ గొడవపై పోలీసులకు కాలనీ వాసులు సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘర్షణకు కారణమైన వారిని పట్టుకుని సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఇక, సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్‌ను నిరోధించడానికి కాలేజీ యాజమాన్యం యాంటీ–ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీతో పాటు పోలీసులు కూడా ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్టకరం

**క్షమాపణలు చెప్పాలన్న మంత్రి అడ్లూరి**
**కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు**

**జగిత్యాల,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రజలను కించపరుస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పవన్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా బేతాళస్వామిని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొండగట్టులో ఇటీవల జరిగిన ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య ద్వారానే వారు ఉన్నత స్థానానికి చేరుతారన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ డ్వాక్రా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో రూ.590 కోట్లు వెచ్చించి నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది తామే అన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు అంకితమని.. దోపిడీదారులకు, దొంగలకు కాదన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా సిఎం రేవంత్ తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

## రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు లేదు

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టనని జగ్గారెడ్డి అన్నారు.

## ఆటోలో అనుమానాస్పదంగా ఇద్దరు మృతదేహాలు

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

**హైదరాబాద్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

నగరంలోని చాంద్రాయణగుట్టలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం కలకలం రేపింది. రోమన్ హోటల్ ఎదురుగా ఉన్న ఓ ఆటోలో ఇద్దరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అధిక మోతాదులో డ్రగ్స్ తీసుకోవడంతోనే వారు మృతిచెందినట్లు భావిస్తున్నారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. అక్కడ మూడు సిరంజీలు లభ్యమయ్యాయి. మరో వ్యక్తి పరారైనట్లు సమాచారం. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ సాయం తో ఆధారాలు సేకరించారు. అక్కడ మూడు సిరంజీలు లభించాయి. దీంతో అధిక మోతాదులోడ్రగ్స్ తీసుకోవడంతోనే వారు చనిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## గుండెపోటుతో ఎస్సై మృతి

**హైదరాబాద్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ లో విషాద ఘటన చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న ఎస్సై గుండెపోటుతో కుప్పకూలడం తీవ్ర విషాదాన్ని నింపింది. మంగళవారం అర్ధరాత్రి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సంజయ్ సావంత్(58) మృతి చెందాడు. సోమవారం రాత్రి నైట్ డ్యూటీలో భాగంగా పోలీస్ స్టేషన్ బ్యారక్ లో ఉన్న సమయంలో.. మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలాడు. విధుల్లో ఉన్న ఇతర కానిస్టేబుల్స్ వెంటనే ఎస్సైని సమీపంలోని కామినేని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు డిక్లేర్ చేశారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు తోటి పోలీసులు సమాచారం అందించారు.ఎస్సై సంజయ్ గత రెండేళ్లుగా ఎల్బీనగర్ పీఎస్ లో పనిచేస్తున్నారు. 1989లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన సంజయ్.. ఈ మధ్యే ఎస్సైగా ప్రమోట్ అయ్యి విధులు నిర్వహిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఎస్సై మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

## పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

**తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్**
**మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

## చెన్నైలో అఖండ-2 ప్రచారంలో బాలయ్య

**తమిళనాడు జన్మభూమి అంటూ వ్యాఖ్య**

**చెన్నై,డిసెంబరు3 (జై భీమ్ న్యూస్):**

తన కొత్త సినిమా 'అఖండ 2' ప్రచారంలో భాగంగా ప్రముఖ నటుడు బాలకృష్ణ చెన్నై వెళ్లారు. అక్కడ నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ తన జన్మభూమి అని చెప్పిన ఆయన.. తెలంగాణను తన కర్మభూమిగా, ఆంధ్రప్రదేశ్ ఆత్మభూమిగా పేర్కొన్నారు. మద్రాస్‌లో తాను గడిపిన జీవితాన్ని, తమిళ దివంగత నటులను గుర్తుచేసుకున్నారు. చిత్రసీమకు వచ్చి 50 ఏళు పూర్తవడం, ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండటం గర్వంగా ఉందన్నారు. వరుసగా నాలుగు చిత్రాలు (అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ హిట్లు కొట్టానని, 'అఖండ 2' ఆ జాబితాలో చేరనుందని నమ్మకంగా చెప్పారు. రొటీన్ చిత్రాల్లో నటించడం ఇష్టం లేదన్నారు. 'అఖండ 2' పాన్ ఇండియా స్థాయిలో డిసెంబరు 5న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ముంబయి, చిక్కబల్లాపుర (కర్ణాటక), హైదరాబాద్, విశాఖపట్నంలో వేడుకలు నిర్వహించిన చిత్ర బృందం.. తాజాగా చెన్నై వెళ్లింది. మరోవైపు, బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన 'అఖండ 2' టీమ్ ఇంటర్వ్యూ విడుదలైంది. పలు వీడియోలు క్లిప్పింగ్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. హిందీలోనూ బాలకృష్ణ అన్‌స్టాపబుల్ అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మహా కుంభమేళాలో చేసిన షూటింగ్‌ను దర్శకుడు బోయపాటి శ్రీను గుర్తుచేసుకున్నారు. కొన్ని సన్నివేశాలు 2 కోట్ల భక్తుల మధ్య దాదాపు 10 గంటలపాటు నీటిలో షూట్ చేశామని తెలిపారు.


## సర్పంచ్ పదవికి తండ్రీ-కొడుకుల మధ్య పోటీ



**హైద్రాబాద్, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో సర్పంచ్ పదవికి నామినేషన్లు ఆసక్తికర మలుపు తీశాయి. ఈసారి సర్పంచ్ స్థానం కోసం తండ్రి–కొడుకు నేరుగా బరిలోకి దిగడం గ్రామంలో ప్రధాన చర్చనీయాంశమైంది. గ్రామానికి చెందిన మానెగళ్ళ రామకృష్ణయ్య, ఆయన కుమారుడు మానెగళ్ళ వెంకటేష్ ఇద్దరూ సర్పంచ్ పదవికి వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేయడంతో స్థానిక రాజకీయాలు హోరాహోరీగా మారాయి. కుటుంబ సభ్యులే ఒకరికి ఒకరు ప్రత్యర్థులుగా మారడం చర్చనీయాంశంగా మారింది. ఝాన్సీలింగాపూర్ గ్రామంలో మొత్తం 1563 మంది ఓటర్లు ఉండగా, ఈసారి సర్పంచ్ స్థానానికి మొత్తం 10 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. తండ్రీ కొడుకుల పోటీ కారణంగా గ్రామంలోని ఎన్నికల వేడి మరింతగా పెరిగింది. కుటుంబ రాజకీయాలు గ్రామ ప్రజల్లో ఆసక్తి రేపుతున్నాయి. గ్రామ ప్రజలు ఈ ఎన్నికలో ఎవరి వైపు మొగ్గు చూపుతారన్నది చూడాలి.

## సర్పంచ్ అభ్యర్థులకు షాక్ ఇచ్చిన ఓటర్లు: "ముందు కోతులను తరిమి : తర్వాత ఓట్లు అడగండి!"




**రేగొండ, 3 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

రేగొండ మండలంలోని ఓ గ్రామంలో పంచాయతీ ఎన్నికల వేళ చోటుచేసుకున్న విశేష పరిణామం ఇప్పుడు స్థానిక రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా అభ్యర్థులు అభివృద్ధి హామీలు, సంక్షేమ పథకాల పేరుతో గ్రామస్తుల మద్దతు కోసం తిరుగుతుంటే, ఈసారి మాత్రం ప్రజలే సర్పంచ్ అభ్యర్థులకు కఠినమైన డిమాండ్‌ను ముందుంచి షాక్ ఇచ్చారు. గ్రామంలో పెరిగిపోతున్న కోతుల సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో విసిగిపోయిన ఓటర్లు, "ఓటు అడగాలంటే ముందుగా మా గ్రామంలో కోతుల బెడదను తగ్గించే చర్యలు తీసుకోండి" అంటూ బహిరంగంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ళు, రోడ్డు పక్కన కనిపించిన ఈ ఫ్లెక్సీల్లో స్పష్టంగా "మా ఓటు అమ్మేది లేదు.. ముందుగా కోతులను తరిమి, గ్రామాన్ని సురక్షితంగా మార్చి తర్వాత ఓటు అడగండి" అనే పదాలు రాసి ఉండటంతో ప్రచారంలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు ఒక్కసారిగా ఇబ్బంది పడ్డారు. కోతుల దాడులతో పంటలు నష్టపోవడం, ఇళ్లలోకి రావడం, పిల్లలు–వృద్ధులు రోజూ భయాందోళనలకు గురవడం గ్రామస్తులను తీవ్రంగా వేధిస్తోందని వారు వెల్లడిస్తున్నారు. ఎన్నోసార్లు స్థానిక అధికారులకు, నాయకులకు సమస్యను చెప్పినా స్పష్టమైన పరిష్కారం కానందున ఎన్నికల సమయంలోనే తమ ఆవేదనను బలంగా వినిపించాలని ఓటర్లు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గ్రామానికి వెళ్లిన అభ్యర్థులు కూడా ప్రజల ఆగ్రహం, ఆందోళనలను స్వయంగా వినాల్సి రావడంతో తక్షణ చర్యల హామీ ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. కోతులను తరిమేందుకు అటవీ, పంచాయతీ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని కొందరు నాయకులు నమ్మకమిచ్చినప్పటికీ, ప్రజలు మాత్రం సమస్య పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టిన తర్వాతే తమ ఓటును వినియోగిస్తామని స్పష్టం చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతున్న తరుణంలో ఓటర్లు ఇంత స్పష్టంగా సమస్య ఆధారిత డిమాండ్లు పెడుతున్న సందర్భం అరుదు కావడంతో ఈ ఘటన స్థానిక రాజకీయాల్లో కొత్త మలుపు తిప్పినట్లైంది.

## రబీ యూరియా కోసం రైతుల క్యూ

**వరంగల్,డిసెంబర్3(జై భీమ్ న్యూస్):**

మళ్లీ చూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. రబీకి ఎక్కడ దక్కదో అన్న ఆందోళనతో క్యూ కట్టారు. రబీ సీజన్లోనూ యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. నల్లబెల్లిలోని వీఎఫ్‌జీ సొసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేస్తున్నారనే సమాచారంతో బుధవారం వేకువజామునే రైతులు బారులు తీరారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రైవేట్ ఎరువుల దుకాణాలతో కుమ్మక్కై ఎరువులు అమ్ముతున్నారని రైతులు ఆరోపించారు. కృత్రిమ ఎరువు కొరత సృష్టిస్తున్నారని వారు ఆక్షేపించారు. ఇలా అమ్ముతుండటంతో ప్రైవేట్ దుకాణాలలో కొనుగోలు చేయలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

**ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు**
**హుస్నాబాద్‌లో బహిరంగ సభలో మంత్రి వివేక్**

**సిద్దిపేట,డిసెంబర్3(జై భీమ్ న్యూస్) :**

ఐదేళ్లలో ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. పేదల కోసం రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్న ÷ర్ అయ్యారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లుఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు తమ ఆస్తులు పెంచుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు మంత్రి వివేక్. బీఆర్ఎస్ అప్పులకు నెలకు రూ. 5 వేల కోట్ల మిత్తీలు కడుతున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యారంగంపై భారం తగ్గుతుందన్నారు. హుస్నాబాద్ లో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్కార్ చేసిన అభివృద్ధితోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలిచిందన్నారు వివేక్. కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్ అని..ఆయన నాయకత్వంలో పనిచేయాలో లేదో ఆ పార్టీ కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?




ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు




స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్ . తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

### అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM